17వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 9 డిసెంబర్ 2023 : పేజీలు 8


## నేటి నుండి ఆర్‌టిసి బస్సుల్లో

# మహిళలకు ఫ్రీ జర్నీ

**పల్లెవెలుగు, ఆర్డినరి, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాలు**







హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మేజర్ న్యూస్ (డిసెంబర్ 8)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీలలో భాగంగా శని వారం నుండి మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్‌లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తు న్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రకటించింది. ఈ సందర్భ ంగా బస్ బవన్‌లో ఉన్నతాధి కారులతో కలిసి టీ ఎస్ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ మీడియా సమావేశంలో మాట్లా డుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలను వివరిం చారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగ ణంలో శనివాసం మధ్యా హ్నం 1.30నిమిషాలకు

మిగతా 2లో

## 1969 తెలంగాణ ఉద్యమకారుల

# సమస్యలను పరిష్కరించాలి

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జరిగిన 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో 369 మంది ఉద్యమకారులు పోలీసు తూటాలకు బల్లై,విద్యార్థులు ఒక సంవ త్సరం మొత్తం ఉద్యమంలో ఉండి ఒక విద్యా సంవత్సరాన్ని పూర్తిగా కోల్పోయి జీవితంలో ఎంతో నష్టపో యారని 1969 తెలంగాణ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆవేదన చెందారు. ఈ మేరకు శుక్రవారం వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన 1969 ఉద్యమకారులతో కలిసి

మిగతా 2లో



## ప్రజలకు అండగా ఉంటా

**పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమే మా గెలుపు**



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్..గడిచిన ఎన్నికల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషి ఫలితంగా బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మా గంటి గోపీనాథ్ పేర్కొన్నారు. విజయోత్సవ సంబురాల్లో భాగంగా ఆ పార్టీ నేతలు స్థానికంగా ఉన్న షంషేర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని బూత్ స్థాయి నాయకులు, సభ్యులను శాలువాతో సత్కరించి విజయం కోసం ప్రతీ బస్తీలలో వారు చేసిన కృషిని కొనియా డుతూ ప్రతీ వక్కరిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు ఎర్రకృష్ణ కుమార్, అజీం, జావిద్, ముస్తాక్, అహ్మద్, కళ్యాణి, ముబిన్, సలీం జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ప్రేమాభిమానాలు

# ఎన్నటికీ మరువను

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలను ఎన్నటికీ మరువలేనని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. భారీ మెజార్టీతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన అరెకపూడి గాంధీని నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ గుల్మొహర్ పార్క్ కాలనీ అసోసియేషన్ సభ్యులు , పార్టీ నాయకులు, అభిమానులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. తనను భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.

# నేటి నుండి ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఫ్రీ జర్నీ

**మొదటి పేజీ తరువాయి :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం. ప్రారంభించగానే మధ్యాహ్నం 2గంటల నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం మహిళలకు అందుబాటులో వస్తుందని అన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి ఆర్టినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచితంగా ఉంటుందని, కేవలం తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం వర్తింపు అని అన్నారు. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తుంపు కార్డులు కండక్టర్లకు చూపించాలని అన్నారు. కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి పరిమితులు లేవని అన్నారు. ప్రయాణించే ప్రతి మహిళలకు జిరో టికెట్ మంజూరు చేయబడుతుందని అన్నారు. అంతరాష్ట్ర సర్వీసులను తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వ ర్తిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే దాదాపు 40వేల మంది డ్రైవర్లు, కండక్టర్లతో శుక్రవారం మధ్యాహ్నం రెండు సార్లు వర్చువల్‌గా సమావేశం నిర్వహించామని తెలిపారు. మొదటి వారం రోజులు ఎలాంటి ఐడి కార్డులు లేకుండా ప్రయాణం చేయవచ్చని, వాటికి అయ్యేవ్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసికి రియంబర్స్‌మెంట్ చేస్తుందన్నారు.

## 1969 తెలంగాణ ఉద్యమకారుల

# సమస్యలను పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**
గన్ పార్క్ వద్ద విలేకరులతో మాట్లాడారు. నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యమకారులు మాటా ్లడుతూ... 1969 ఉద్యమం లో పోలీసు లాటి దెబ్బలు తింటూ, వివిధ కేసుల్లో నెలల తరబడి జైలు జీవితం గడిపి అనేక విధాల నష్ట పోయిన,అదే ఉద్యమస్ఫూర్తితో మలి ఉద్యమంలో కూడా కీలకంగా పాల్గొన్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి మా డిమాండ్ల పరిష్కారం కోసం అనేక విధాలుగా నాటి ఉద్యమ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినామని చెప్పారు. కానీ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదు, ముఖ్య మంత్రి కెసిఆర్ కు ఉద్యమకారులు అంటే లెక్క లేదని వెల్లడించారు. ఆయన ఒక్కడి వల్లనే తెల ం గాణ వచ్చిందని అనే భావనతో ఎవరిని లెక్క చేయ లేకుండా కాలం వెళ్లదీశారు. మా ఉద్యమకా రుల్లో సగం మంది ఇప్పటికే లోకాన్ని విడిచిపో యారు .మిగిలిన కొద్దిమంది ఆర్థికంగా ఆరోగ్యప రంగా చాలా బాధపడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ మేనిఫెస్టోలో మా సమస్యలను పరిష్కరిస్తామని పెట్టినందున , మేమందరము రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం పనిచ ేశామని అన్నారు. మీరు మేనిఫెస్టో పెట్టిన విధంగా తెలంగాణ రాష్ట్రము కొరకు పోరాడి అమరులై న అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం , నెలకు 25 వేల రూపాయల పెన్షన్ ఇతర ప్రయోజ నాలు కల్పించాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు 250 చదరవు గజాల స్థలము ,గౌరవ భృతి మరియు ఉచిత వైద్య సౌక ర్యం కల్పిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభు త్వం నుండి ఒక కమిటీని ఏర్పరిచి , ఆ కమిటీలో తమను కూడా భాగస్వాములను చేసి , నిజమైన ఉద్యమకా రులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## రూ.3కోట్ల విలువైన డ్రగ్స్ ల్యాబ్ తయారీదారులను అరెస్టుచేసిన టిఎస్ఎన్ఏబి అధికార బృందం పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా డ్రగ్స్ ల్యాబ్‌ను తయారుచేస్తున్న నలుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు మూడుకోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టిఎస్ఎన్ఏబి సంగారెడ్డి జిల్లా ఎస్.పి.సిహెచ్. రూపేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....హథానూర్ మండలంలోని బోరపట్లకు చెందిన మహ్మద్ యూనస్ (40),గుండ్ల మచ్‌నూర్‌కు చెందిన గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ (36),జిన్నారం మండలంలోని కొండకంచి గ్రామానికి చెందిన కృష్ణగారి నిర్మల్ గౌడ్ (30),పటన్‌చెరువులోని ఇస్నాపూర్‌కు చెందిన పసుపులేటి మాణిక్యాలారావు (39)లుకల్సి స్నేహితులు. వీరిలో మహ్మద్ యూనస్‌కు గతంలో డ్రగ్స్ తయారి చేయడంలో నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలే ఇతను రియల్ ఏస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించి,అనుకోకుండా తనతోపాటు అరెస్టు అయిన నిందితులనుకల్సి స్నేహితులుగా మారారు. ఇదిలా ఉండగా మహ్మద్ యూనస్ ఆల్‌ప్రాజోలం,నార్‌దజెపమ్,సైకోట్రాపిక్ డ్రగ్స్‌ను తయారిచేసి,అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ వారికి తగిన ప్రణాళికను రచింపజేశాడు. ఈ నలుగురుకల్సి రహస్యంగా జిన్నారంలోని కొడకంచి గ్రామంలోగల నిర్జీవ ప్రదేశంలో గత ఏడాది క్రితం అక్రమంగా డ్రగ్స్ ల్యాబ్‌ను స్థాపించి,డ్రగ్స్‌ను తయారిచేసి,అమ్మతు న్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించ డంతో, వారిని తమ పోలీసులు నిఘావేసి, నలుగురుని అరెస్టు చేసి, వారివద్దనుంచి సుమారు 3కోట్ల విలువైన డ్రగ్స్‌ను,రెండు ద్విచక్రవాహ నాలు,ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.పి. రుపేష్ పేర్కొన్నారు. ఈదాడి కేసులో టి.ఎస్.ఎన్.ఏ.బి. ఎస్.పి. జి. చక్రవర్తి, డి.ఎస్.పి. సిహెచ్. శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ పి. రమేష్‌రెడ్డి,ఇన్‌స్పెక్టర్లు జి.ఎస్. డేనియల్, ఎస్.ఐ. సి. వెంకట్‌రాములు,సిబ్బందితోపాటు జిన్నారం పోలీసులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన గంజి శ్రీనివాస్ నేత

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని టీపీసీసీ వీవర్స్ సేల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గంజి శ్రీనివాస్ నేత సీఎం రేవంత్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ 60 ఏళ్ల కొట్లాడా మూడు తరాల ఉద్యమం చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటికీ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి చెంది భారతదేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ టీఎస్ఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం నిధులు రూ. 7.30 కోట్లతో చేపట్టిన అభివృాఎద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన ఆటోనగర్లో సీ.సీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాదావు రూ. 3.00 కోట్ల వరకు సీసీ రోడ్లు, టీఎస్ఐఐసీ కార్యాలయానికి రూ. 40.00 లక్షలు, ఎల్ఈడీ లైట్ల కోసం రూ. 1.80 కోట్లు, ఎస్టీపీ పనులు తదితర అభివృాఎద్ధి పనులు కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. విజయశ్రీ కాలనీ, శుభోదయ కాలనీ, జడ్జస్ కాలనీ వాసులకు ప్రత్యామ్నాయంగా విజయవాడ హైవేకు ప్రధాన లింక్ రోడ్డు, హిందూ ముస్లింల శ్మశాన వాటిక మధ్యన నుంచి మన్సూరాబాద్ చౌరస్తా వరకు ఉన్న కాలనీలకు కూడా ఈ రోడ్లను ఉపయోగించుకోవచ్చునని, సహారా రోడ్డుకు కూడా కొద్దిగా ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. ఆటోనగర్ రోడ్డుకు ఎన్ క్రోచ్ అయిన ర్యాంపులను, అరుగులను తొలగించడం జరుగుతుందని, నాసిరకంగా రోడ్లు వేస్తున్నారని ఈ విషయం పై సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, గుత్తేదారులు చాలా నిర్లక్ష్యం వహిస్తు దుర్వినియోగం చేస్తున్నారని, రాత్ర వేళల్లో లైట్లు వెలగడం లేదని మండిపడ్డారు.

## కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జల్ పల్లి బిఎస్పీ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్08):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆదిల్లా మహేష్ కుమార్, నాగిర్ల మాధవ్, యంజాల వినోద్ కుమార్, కొండ వెంకటేష్ గౌడ్ శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ అబ్దుల్ భారీ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గ్రహించి పార్టీలో చేరుతున్నమని అన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానించిన పాత్రికేయులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 8 ) :షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌ను పాత్రికేయులు, పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. శాసన సభ్యులు ఎన్నికైన వీర్లపల్లి శంకర్ శుక్రవారం కొందుర్గు మండల కేంద్రానికి గెలుపొంది మొదటి సారిగా మండలానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలనను కొనసాగిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మూడు రోజుల ఫెలోషిప్ ఇన్ అడ్వాన్స్ డ్ లాప్రోస్కోపిక్ ఆంకాలజీ 2023 సదస్సు ప్రారంభం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫెలోషిప్ ఇన్ అడ్వాన్స్ డ్ లాప్రోస్కోపిక్ ఆంకాలజీ 2023 కాన్ఫరెన్స్ ను బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ సర్జన్స్ తో కలసి సంయుక్తంగా మూడు రోజుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ కాన్ఫరెన్స్ లో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి వచ్చిన 100 మందికి పైగా మినిమల్ యాక్సెస్ సర్జన్స్ పాల్గొంటున్నారు. వీరందరూ ఈ మూడు రోజుల పాటూ తాము గడించిన అనుభవాలను, నైపుణ్యాన్ని తమ సహచరులతో పంచుకోవడమే కాకుండా లాప్రోస్కోపిక్ సర్జరీలో అందుబాటులోనికి వచ్చిన అత్యాధునిక పరిజ్ఞానాన్ని కూడా చర్చించనున్నారు. తద్వారా ఒకరి వద్ద నుండి మరొకరు నేర్చుకోవడమే కాకుండా తమ తమ నైపుణ్యాలు మరింత మెరుగుపరచుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ వేదికగా మారనుంది. దీంతో పాటూ కాన్ఫరెన్స్ లో పాల్గొనే వారికి ఫాల్స్ అంకాలజీ ఫెలోషిప్ పరీక్షలో పాల్గొనడానికి కూడా ఈ కాన్ఫరెన్స్ లో అవకాశం కలిపిస్తున్నారు. తద్వారా ఆయా అభ్యర్థులు తమ తమ ప్రజ్ఞాపాటవాలను పరీక్షించుకోవడానికి వీలవుతుంది. ఇలా ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ ను నేటి ఉదయం హాస్పిటల్ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్వీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సీఈఓ డా. ఆర్ వి ప్రభాకర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ఆర్ వి ప్రభాకర రావు మాట్లాడుతూ నియమిత సమయాలలో రోగులకు సేవలు అందిస్తున్న వైద్యులు మధ్య విజ్ఞాన మార్పిడి ఎంతో అవసరమని అన్నారు. తాము గడించిన అనుభవాలను ఇచ్చి వుచ్చుకోవడం ద్వారా వైద్యులు కొత్త పరిజ్ఞానాలతో పాటూ సరికొత్త టెక్నిక్ లను అవగాహన చేసుకోవడానికి వీలవుతుందని అనారు. తద్వారా తాము చికిత్స అందించే రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ లో సరికొత్త అనుభవాలు నేర్పించే పాఠాలు ఎంతగానో పాల్గొంటున్న వారికి ఉపయోగపడుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మెడికల్ డైరెక్టర్ డా టియస్ రావు మాటలాడుతూ ఎప్పటికవుడు అందుబాటులోనికి వస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ చికిత్సలో వస్తున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాల్సిందేనన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో కూడా కేస్ స్టడీ ప్రజంటేషన్ తో పాటూ జరిగే పలు కీలక చర్చలలో అందరూ ఉత్సాహంగా పాల్గొని నివుణుల వద్ద నుండి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం డా. ఈశ్వర మూర్తి మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడానికి వీలు కలిపించిన హాస్పిటల్ యాజమాన్యానికి కృా ఎతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహక కమిటీ సభ్యులను అభినందించారు. కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్న వారందరూ విజ్ఞానాన్ని సముపార్జించేలా సద్వినియోగం చేసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముందుగా వేదిక అలంకరించిన పెద్దలు సాంప్రదాయ పద్ధతిలో ద్వీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్ హెరూర్, బోర్డ్ మెంబర్, డా టెయస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్, యాడ్ లైఫ్, డా ఫణికోటేశ్వర రావు, మెడికల్ సూపర్నింటెండెంట్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ డివిజన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం

హైదరాబాద్, మేజర్న్యూస్: డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్ యుసిసి), సికింద్రాబాద్ డివిజన్ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్‌లోని సంచాలన్ భవన్‌లో జరిగింది.. ఈ సమావేశానికి సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ అధ్యక్షత వహించారు. డిఆర్‌యుసి కమిటీలో మొత్తంగా 13 మంది సభ్యులకుగాను 6 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్, 2023 వరకు సికింద్రాబాద్ డివిజన్ సాధించిన విజయాలను సికింద్రాబాద్ డివిజన్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి భరతేష్ కుమార్ జైన్ సభ్యులకు వివరించారు. ప్రయాణీకుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి గురించి సభ్యులకు వివరించారు. డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు పనులు పూర్తి చేసేందుకు డివిజన్ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సభ్యులు పంపిన ప్రధాన డిమాండ్‌లలో రైళ్లకు అదనపు స్టాప్‌ల ఏర్పాటు, ప్రయాణికుల సౌకర్యాలైన లిఫ్టులు, ఎస్కలేటర్ల ఏర్పాటు, రైళ్ల సమయపాలన, స్టేషన్లు, రైళ్లలో పరిశుభ్రత వంటి అంశాలపై చర్చించారు. సభ్యుల సూచనలు/అభ్యర్థనలను మార్గదర్శకాలు/నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎం. బసవరాజ్, ఇతర బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.



# తాజ్ కృష్ణలో కొలువుదీరిన వెడ్డింగ్ స్పెషల్ సూత్ర ఎగ్జిబిషన్




. సోమాజిగూడ /మేజర్ న్యూస్. అన్ని తరగతుల వెడ్డింగ్ షాపింగ్ సౌకర్యం అందరికీ ఒకే గొడుగు కిందికి తీసుకు వచ్చేందుకు గాను నగరంలో నీ తాజ్ కృాఎష్ణ హోటల్ లో సూత్ర ఎగ్జిబిషన్ ను ఎర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆనందం మరియు వివాహ కోసం ఫ్యాషన్ కలిసి ఎగ్జిబిషన్ అనుభూతి ఉంటుందనీ పేర్కొన్నారు నిర్వాహకులు. 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రదర్శన కొనసాగుతుందని,మేకప్ లేదా అలంకరణలు, రోజు ప్రత్యేక చేయడానికి ప్రతిదీ పరిపూర్ణత ఉండాలనీ ప్రతీ కుటుంభం కోరుకుంటుందని అందుకు సూత్ర సరైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ రోజుల్లో ప్రతి వధువు మరియు వరుడు వారి దుస్తులను ప్రత్యేకత వుట్టిపడెలా ఉండాలనీ కోరుకుంటారని , ఈ ఎగ్జిబషన్ అందుకు సరైన వేదిక అన్నారు. ఉత్తమ భారతీయ శిల్పకళా నైపుణ్యాన్ని, ప్రామాణిక సంప్రదాయాన్ని ప్రదర్శనకు తీసుకురావడమే సూత్రా ఎగ్జిబిషన్ లక్ష్యం. భారతీయ ఆధునిక మరియు సాంప్రదాయ శైలి యొక్క అవసరాలను దృాఎష్టిలో ఉంచుకుని, సూత్రా ఎగ్జిబిషన్ వధూవరులు, వధూవరులు, మరియు పిల్లలు కూడా ఈ ఎగ్జిబిషన్లకు అనుకూలంగా ఉంటుంది.

# ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సంతోషకరం

## - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పగా, శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి మ్యానిఫెస్టోలో భాగమైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని అమలులోకి తీసుకువచ్చారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉచిత ప్రయాణం నిర్ణయంతో రాష్ట్రంలోని మహిళలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## జనవాసాల మధ్య ఉన్న వైన్స్ షాప్ తొలగించాలి

### ఎల్బీనగర్ బిఎస్పి ఇన్‌చార్జ్ జక్కా యాదగిరి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జైపురి కాలనీలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్స్ షాప్‌ను తొలగించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎస్పి ఇన్‌చార్జ్ జక్కా యాదగిరి డిమాండ్ చేశారు. జనవాసాల మధ్య మధ్యం షాప్ ఉండడం వల్ల స్తానికులకు ఇబ్బందిగా మారిందని, కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల ముఖ్యంగా మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఈ వైన్స్‌ను తొలగించాలన్నారు. తక్షణమే ఈ వైన్స్‌ను జనవాసాల మధ్య నుండి బండ్లగూడ మెయిన్ రోడ్డుకు తలరించాలని ఈ సందర్భంగా జక్కా యాదగిరి సూచించారు. ఈకార్యక్రమంలో గువ్వల సాయి రామక్రిష్ణ ముదిరాజ్, వేముగంటి సంపత్, కట్ల కుమార్, ఆనగల్ల స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామని, సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.



నిరుద్యోగ విద్యార్థులు తల పెట్టిన నిరుద్యోగుల విజయోత్సవ ర్యాలీ అశోక్ నగర్ చౌరస్తా నుండి సిటీ సెంట్రల్ లైబ్రరీ, చిక్క డ్పల్లీ వరకు జరిగినది. విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ ర్యాలీ లో ప్రొఫెసర్ కోదండరామ్ సార్ గారు, విశ్రాంత ఐఏఎస్ అకునూరి మురళి గారు మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులు పాల్గొని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ గారిని మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులను కలిసిన తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అయోధ్య వారిని కలిసి సన్మానించారు. ఈ సమావేశములో గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సమస్యల గురించి తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమములో హైదరాబాద్ నగర గ్రంధాలయ సంస్థ ఉద్యోగి సుకేష్ కుమార్ గారు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## హైదరాబాద్ ఆఫీస్ సెక్టార్ లో 2023 - 25 నాటికి 35 - 38 మిలియన్ల చదరపు అడుగుల వ్యాపార పార్కుల స్థాపన

హైదరాబాద్, మేజర్న్యూస్:భారత దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ అయిన సీబీఆర్ఈ సౌత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు తన నివేదికను ప్రకటించింది. ఇప్పటి నుంచి రాబోయే రోజుల వరకు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫలితాలను వెల్లడించింది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ అభివృా ఎద్ధి దశలు, ఆఫీస్, రెసిడెన్షియల్ సెక్టార్ల సమాచారాన్ని ఈ నివేదిక తెలియజేస్తుంది. ఈ నివేదిక ప్రకారం.. రాబోయే రెండు మూడు ఏళ్లలో హైదరాబాద్ లో సుమారు 35 – 38 మిలియన్ల అదనపు లే అవుట్లు వేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రాథమిక, సూక్ష్మ మార్కెట్లలో అధిక నాణ్యత కలిగిన వ్యాపార పార్కులు రాబోతున్నాయి. ఔట్ సోర్సింగ్ కేంద్రాలు, బ్యాంక్, ఆఫీసులు, పరిశోధనా, అభివృాఎద్ధి సౌకర్యాలు, ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలు రానున్నాయి. కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ దృా ఎష్ట్యా 2019 నుంచి నగర కారిడార్ లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది.

# తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన బాధిత రైతులకు న్యాయం చేయాలి

- లేనిపక్షంలో జాతీయ స్థాయి ఉద్యమాలు చేస్తాం
- బాధిత రైతాంగ పోరాట వేదిక కన్వీనర్ తన్నీరు వెంకటేశ్వర్లు



హిమాయత్నగర్ , మేజర్ న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాజెక్టుల్లో జీవితాలను కోల్పోయిన బాధిత రైతులకు పూర్తి స్థాయి నష్టపరిహారాలు చెల్లించి న్యాయం చేయాలని బాధిత రైతాంగ పోరాట వేదిక కన్వీనర్, హైకోర్టు న్యాయవాది తన్నీరు వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. డిసెంబర్ 2వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రలో జరిగిన ధర్మాగ్రహ సభ విజయవంతం అయిందని,ఈ సభలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించామని తెలిపారు. బషీర్బాగ్ దేశోద్ధారక భవన్లో ఏర్పాటుచేసిన సమావేశం భాధిత రైతాంగ పోరాట వేదిక ఏర్పాటు చేసిన సమావేశంలో తన్నీరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..వేదిక డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ నిర్మింస్తామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారాం ప్రాజెక్ట్ బాధిత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రధానంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనేతర రైతులకు మధ్య భూమార్పిడిపై ఎలాంటి కొనుగోలు జరపరాదని చట్టం ఉన్నదని, ఇక్కడ ఎకరానికి బాధిత రైతులకు రూ.8లక్షల ఇచ్చి, పక్కనే ఉన్న ఇతర ప్రాంతాల వారికి రూ. 30 లక్షల నష్టపరిహారం ఇచ్చారని దీనివల్ల పంటలు పండే భూములను పోగొట్టుకున్న ఏజెన్సీ రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గిరిజన చట్టాలను అనుసరించి వారికి అన్నం పెట్టే భూములకు ఎకరాకు 35 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా చందనపల్లిలో ఇన్నా పేరుతో ప్రభుత్వ దళారీ సంస్థ బాధిత రైతులకు కేవలం రూ.8లక్షలు చెల్లించి ప్రభుత్వం నుండి రూ. 1కోటి వరకు కంపెనీలకు అమ్మి దళారీగా వ్యవహరించి రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుల బాధితులకు రావలసిన న్యాయమైన పూర్తి పరిహారం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. తాండూరు ఏరియాలో చెట్టినాడు సిమెంట్ కంపెనీ రైల్వే ట్రాక్ బాధితులకు ప్రభుత్వ కంపెనీలు కలిసి బాధితు రైతులకు మోసం చేశారని వారికి న్యాయం చేయాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు బాధిత రైతాంగం దశాబ్దాలుగా పరిహారం అందని వారికి తక్షణం న్యాయం చేయాలని, ఏపీలో పోలవరం ప్రాజెక్టు తక్షణం పూర్తి చేసి రాయలసీమ తదితర కరువు ప్రాంత రైతులకు కరువు నుండి విముక్తి చేయాలన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం ఉచితంగా భూములు ఇచ్చిన రైతులకు జీవ విధ్వంసం కుట్రలపై సుప్రీంకోర్టులో రిటైర్డ్ జడ్జితో విచారణ కమిషన్ను వేసి దోషులను శిక్షించాలని కేంద్ర హోం శాఖను డిమాండ్ చేస్తున్నామన్నారు. కరోనా కాలంలో వైద్యం కోసం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న బాధిత రైతు కుటుంబాల కోసం పార్లమెంటులో ప్రకృతి విపత్తు చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ చట్టం కరువు కాటక రైతులకు కొంత ఉపశమనం కలిగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం బాధిత రైతుల సమస్యలు పరిష్కరించకపోతే జాతీయ స్థాయిలో భారీ రైతు ఉద్యమాలు చేపడుతామని తన్నీరు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో వేదిక నాయకులు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా.. శేరిలింగంపల్లి సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,నాయకులు, అభిమానులు పలువురు ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ విజయం సాధించిన అరెకపూడి గాంధీకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఎంతో కష్టపడి గెలిపించిన వారందరి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా అందుబాటులో ఉంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని, సమస్యలను పరిష్కారిస్తానని తెలిపారు. గాంధీని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహంలో తలపెట్టిన అన్ని పనుల్లో విజయం సాధించాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నూతన గృహంలో తలపెట్టిన అన్ని పనుల్లో విజయం సాధించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పవన్ కు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు పవన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన గౌడ సంఘం సభ్యులు



కాప్రా, మేజర్న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనస భ్యులు బండారి లక్ష్మారెడ్డిని చర్లపల్లి గౌడ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల స్థలం సమస్యను పరిష్కరించాలని లక్ష్మారెడ్డిని గౌడ సంఘం సభ్యులు కోరారు.ఈ సందర్భంగా గౌడ సంఘం సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు కాసుల ఆనంద్ రాజ్గౌడ్,రుద్రగోని రాంచందర్ గౌడ్,రాగీరు నర్సింహ గౌడ్,నిమ్మల అశోక్ గౌడ్,బొడిగె రాజుగౌడ్,కె ప్రేమ్ గౌడ్,ఆర్ నాథం గౌడ్,కె బాలకృష్ణ గౌడ్,ఆర్ బాబు గౌడ్,బి జ్ఞానేశ్వర్ గౌడ్, శ్రీరాములు గౌడ్, బి క్రాంతి గౌడ్, బి రజనీకాంత్ గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఎంపీపీ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఐక్య క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాషువా పుచ్చకాయల, క్యూసిసిఏ జెనరల్ సెక్రెటరీ పాస్టర్ అబ్రహం, బీపీఎఫ్ ట్రెజరర్ జేమ్స్, పాస్టర్ రవిరాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



కాప్రా, మేజర్న్యూస్ :సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు ,ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ మీ అభిమానం, మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : మాజీ సీఎం,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి ఆయన కాలు జారి కిందపడటంతో తీవ్ర గాయమైంది. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్ష ణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్య ంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో మాజీ సీఎం,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్కు అభినందనలు తెలుపుకున్న కార్వాన్ నియోజకవర్గం ప్రజలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యేగా మూడోసారి ఘన విజయం సాధించిన కౌసర్మోహి యుద్దీన్ను నియోజకవర్గంకు చెందిన పలు బస్తీ ప్రతినిధులు ఆయన కార్యాలయానికివచ్చి, ప్రత్యే కంగా శాలువాకప్పి ఘనంగా సత్క రించి, అభినందనలు తెలియ జేస్తున్నారు. అనంతరం ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ మాట్లాడుతూ కార్వాన్ ప్రజలు తనమీద చూపుతున్న ఆదరణను తాను ఏప్పటికి మర్చిపోనని,స్థానిక బస్తీ సమస్యలను పరిష్కరించడంలో తాను ఏప్పటికి ముందుంటానని ఆయన చెప్పారు.

# పలు రంగాలకు తీవ్రంగా సైబర్ ముప్పు



- సైబర్ భద్రత రంగంలో నిపుణుల కొరత తీవ్రం,
- ఏఐతో అనుసంధానించి వినూత్నంగా భద్రత కల్పిస్తున్న టీసీపీ వేవ్,
- సీటీవో సదస్సులో సంస్థ ప్రతినిధుల వెల్లడి

హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి):డీడీఐ, ఏడీసీ సొల్యూషన్లలో ముందంజలో ఉన్న టీసీపీ వేవ్ సంస్థ.. నగరంలోని ద వెస్టిన్ హైదరాబాద్ మైండ్స్పేస్లో బుధవారం సీటీవో సదస్సు నిర్వహించింది. చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్లు (సీటీవోలు), చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు (సీఐఎస్వోలు), సైబర్ సెక్యూరిటీ నిపుణుల కోసం రూపొందించిన ఈ ప్రత్యేక సమావేశంలో దేశం లోని 30 సంస్థలకు చెందిన సీటీవోలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు సహా 40 మంది నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీసీపీ వేవ్ సహ వ్యవస్థాపకుడు,చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శాం పారేపల్లి,చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మురళి సప్ప మాట్లాడుతూ...సైబర్ సెక్యూరిటీ అనేది భారతదేశ వృద్ధికి, సుస్థిరతకు చాలా కీలకం అన్నారు. ఈ విషయాన్ని టీసీపీ వేవ్ పూర్తిగా అర్థం చేసుకుని డిజిటల్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉంది. తన స్వదేశీ నాత్మక డీఎన్ఎస్ సెక్యూరిటీ సొల్యూషన్లతో ప్రస్తుత డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వ్యాపారాలు సజావుగా సాగేందుకు వీలు కల్పిస్తోంది. మన దేశంలో ఆర్థిక, వైద్య, ఐటీ/ఐటీఈఎస్, రీటైల్, ప్రభుత్వ రంగాలకు సైబర్ ముప్పు ఎక్కువగా ఉంది. ఈ పరిశ్రమలకు సైబర్ భద్రత కల్పించడం లో టీసీపీ వేవ్ ప్రత్యేకత సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ మార్కెట్ విస్తృతంగా పెరుగుతోంది. భారతదేశం ఈ రంగంలో మంచి సేవలు అందిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవడంలో మా సంస్థ ముందుంది. అయితే ఎప్పటికప్పుడు సరికొత్త ముప్పులు వస్తున్నాయి. అదే సమయంలో ఈ రంగంలో నిపుణుల కొరత బాగా ఉంది. అందుకే మేం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆర్ అండ్ డీ మీద కృషిచేసి ఈ సవాళ్లను అధిగమిస్తున్నాం. ఏఐ–ఆధారిత డీఎన్ఎస్ సెక్యూరిటీ సొల్యూషన్లను అందించడం ద్వారా సైబర్ భద్రతను పునర్నిర్వచించాలన్నది టీసీపీ వేవ్ యోచన. తద్వారా ప్రతి ఒక్కరికీ డిజిటల్ ప్రపంచంలో భద్రత కల్పిస్తాం. ఇక సైబర్ సెక్యూరిటీ రంగంలో హైదరాబాద్ ప్రమాణాలు చాలా బాగున్నాయి. ఇక్కడి నిపుణులకు టీసీపీ వేవ్ పెద్దపీట వేస్తుంది. వారిని ఈ ప్రాంతంలో మంచి నిపుణులుగా తీర్చిదిద్దుతుందని వారు తెలిపారు.

## ప్రేమ, కరుణ కలిగి ఉండాలి : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. శుక్రవారం ఎంపీపీ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఐక్య క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాషువా పుచ్చకాయల, క్యూసిసిఏ జెనరల్ సెక్రెటరీ పాస్టర్ అబ్రహం, బీపీఎఫ్ ట్రెజరర్ జేమ్స్, పాస్టర్ రవిరాజా, పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో ప్రారంభమైన గోల్డెన్ పెవిలియన్ రెస్టారెంట్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : విజయవాడకు చెందిన, గత 35 ఏళ్లగా వైవిధ్యమైన వంటకాలతో భోజన ప్రియులను ఆకట్టుకుంటున్న ప్రఖ్యాత సంస్థ, గోల్డెన్ పెవిలియన్ ఇప్పుడు హైదరాబాద్లోని బంజారాహిల్స్లో తమ సరికొత్త కళాఖండాన్ని సగర్వంగా ప్రారంభించింది. అలీతో సహా మాస్వాటీ (మస్వాటీ గ్రూప్ చైర్మన్) విశిష్ట అతిథుల జాబితాలో ఉన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య, ఆంధ్రా స్టైల్ బిర్యానీ మరియు హలీమ్లకు ప్రసిద్ధి చెందిన గోల్డెన్ పెవిలియన్ ద్వారా రూపొందించబడిన మహోన్నతమైన రుచులను అతిథులు ఆస్వాదించారు. మెనూలో అనేక రకాల సిగ్నేచర్ వంటకాలు ఉన్నాయి, ఇందులో ముర్గ్ లాహోరీ కబాబ్, క్రంచీ ఫ్రైడ్ చికెన్, హైదరాబాదీ జాఫ్రానీ మటన్ దమ్ బిర్యానీ మరియు విజయవాడ స్పెషల్ షాహీ ఘోష్ బిర్యానీ ఉన్నాయి. గోల్డెన్ పెవిలియన్ మేనేజింగ్ డైరెక్టర్ సాజిద్ మహ్మద్ తన సంతోషాన్ని వెల్లడిస్తూ బంజారాహిల్స్లో గోల్డెన్ పెవిలియన్ను గ్రాండ్గా ఆవిష్కరించడం వంటల వారసత్వానికి సంబంధించిన వేడుక మరియు అసమానమైన భోజన అనుభవాలను అందించడంలో మా నిబద్ధతకు నిదర్శనం. విజయవాడకు చెందిన 35 సంవత్సరాల పాత బ్రాండ్, గోల్డెన్ పెవిలియన్. ఇది కేవలం రెస్టారెంట్ మాత్రమే కాదు; ఇది ఆంధ్రా వంటకాల యొక్క కాలానుగుణమైన ఆకర్షణకు నిదర్శనం. మా కలినరీ కథనాన్ని శక్తివంతమైన హైదరాబాద్ మరియు వెలుపల ఉన్న నగరాలతో పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు .గోల్డెన్ పెవిలియన్ ప్రస్తుతం 80 ఆఫ్లైన్ రెస్టారెంట్ల వ్యాప్తంగా పనిచేస్తు స్విగ్గి మరియు జొమాటో వంటి ప్రముఖ ప్లాట్ఫారమ్ల ద్వారా ఆహార ప్రియులకు తమ వంటల నైపుణ్యాన్ని విస్తరింపజేస్తుంది. విజయవాడ లో ప్రారంభించి 35 ఏళ్ల బ్రాండ్గా, గోల్డెన్ పెవిలియన్ ఆంధ్రా వంటకాలలో దాని ప్రామాణికత మరియు ఆవిష్కరణల కోసం అపూర్వ ఖ్యాతిని పొందింది. హైదరాబాద్లోని బంజారాహిల్స్లో విస్తరణ, నగరం యొక్క అద్భుతమైన రుచుల ప్రపంచాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు మార్కెటింగ్ ఏజెన్సీ అయిన స్వాన్ఫుల్ డిజిటల్ మీడియా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషించింది.

### క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

## డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రిస్టియన్ మైనారిటీ కమిటీ యునైటెడ్ చర్చిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్ఎంసి గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ రవికుమార్, జెనరల్ సెక్రెటరీ ప్రదీప్ శ్యామ్, జాయింట్ సెక్రటరీ జెరేమియ, ప్రగతినగర్ పాస్టర్స్ ప్రెసిడెంట్ సిల్వెస్టర్, యూసీడబ్ల్యుఏ ట్రెజరర్ దయానిధి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిక్ష శోధనలో ఆగని ఖగోళ ఆవిష్కరణల పరంపర

### శోధనలో ఔరా అనిపిస్తున్న చిన్నారి సిద్దిక్ష



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఖగోళ శాస్త్ర శోధనలో చిన్నారి సిద్దిక్ష ప్రయత్నాలు ఔరా అనిపిస్తున్నాయి. నవంబర్ 22న 11 ఏళ్ల వయస్సులో గ్రహ శకలం కనుగొని రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిన సిద్దిక్ష ప్రస్తుతం మరో గ్రహ శకలం ఉనికిని కొనుగొని నెల తిరిగే లోపే మరొక మైలు రాయిని అందుకుంది. వనస్థలిపురం నర్సింహ్మారావునగర్లో నివాసించే విజయ స్కూల్ ఆఫ్ బిజినెస్ మానేజెమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సిహెచ్ చైతన్య స్టాక్ అనలిస్ట్ విజయ్ అయ్యంగార్ల చిన్న కుమార్తె ఏడవ తరగతి చదువుతు తన అక్క శ్రీయ ఆత్రేయ స్ఫూర్తితో ఖగోళ పరిశోధన లో సత్తా చాటుతుంది. ఇంతకు ముందు 2021లో తన అక్కతో కలిసి 2021 జిసి 103, గత నెల నవంబర్ లో తనే సొంతంగా 2022 ఎస్డి 66 ని కొనుగొన్న సిద్దిక్ష ఈ సారి గత 21 అక్టోబర్ – 15 నవంబర్ 2022 మధ్య జరిగిన అస్టెరాయిడ్ సర్చ్ క్యాంపెయిన్లో పాల్గొని పాన్ స్టార్స్ టెలిస్కోప్ ద్వారా తీసిన ఛాయా చిత్రాలను అస్ట్రోమెట్రిక్ సాఫ్ట్ వేర్తో విశ్లేషించి బృహస్పతి అంగారక గ్రహాల మధ్య మెయిల్ బె ల్ట్ అస్టెరాయిడ్ లో కనుగొన్న గ్రహ శకలానికి 2022 ౦౦ 93 గా గుర్తింపు నిచ్చారు. ఈ ఆవిష్కరణ పారిస్లోని అంతర్జాతీయ ఆస్ట్రోనామికల్ యూనియన్, నాసా నిర్వహించే జెట్ ప్రోపల్షన్ లాబరేటరీ వరల్డ్ మైన ర్ బాడీ కాటలాగ్లో పొందుపరిచారు. సిద్దిక్ష స్పేస్ పోర్ట్ ఇండియా ఫౌండేషన్ న్యూ డిల్లీ ద్వారా శిక్షణ పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సీఎం గారు మాకు పర్మిట్ చేయండి

### - తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్స్ యూనియన్



ఖైరతాబాద్,మేజర్ న్యూస్ : గత రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ మీటర్స్ రీడర్స్ గా పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమాజిగూడ లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రము సమర్పించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఉన్నత అధికారులతో సమక్షించి తమ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు యూనియన్ నాయకులు బాబ్జి తెలిపారు. తమ ముఖ్యమైన డిమాండ్ ఉద్యోగ భద్రత తో పాటు 30 రోజుల పని దినాలను కల్పించాలని వీటితోపాటు జీవో నెంబర్ 11 ను అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. తమ డిమాండ్లకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రశాంత్ గౌడ్, చిరంజీవి తదితరులు ఉన్నారు.

## క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రిస్టియన్ మైనారిటీ కమిటీ యునైటెడ్ చర్చిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్ఎంసి గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ రవికుమార్, జెనరల్ సెక్రెటరీ ప్రదీప్ శ్యామ్, జాయింట్ సెక్రటరీ జెరేమియ, ప్రగతినగర్ పాస్టర్స్ ప్రెసిడెంట్ సిల్వెస్టర్, యూసీడబ్ల్యుఏ ట్రెజరర్ దయానిధి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్ డివిజన్ పరిధిలోని నర్మద నర్సింగ్ హోమ్ సమీపంలోనీ మాధవరావు లేన్ లో నిర్మిస్తున్న నూతన విడిసిసి రోడ్డు పనులనుగాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. రోడ్డు నిర్మాణం పనులు కొనసా గుతు న్నాయని. మరో పదిహేను రోజుల్లో స్థానిక మాధవరావు లేన్ కాలనీ వాసుల రోడ్డు సమస్య పరిష్కారమై, నూతన రోడ్డు ప్రజల అందుబాటులోకి వస్తుందని కార్పొరేటర్ గారు తెలిపారు. డివిజన్ లో పెండింగ్లో ఉన్న మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్య క్రమంలో బిజెపి నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ గారు, జిహెచ్ ఎంసి అసిస్టంట్ ఇంజినీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, శ్రీనివాస్,మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రంగనాథస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృాఎప, చల్లనిచూవు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి సాయి,శ్రీనివాస్, మధు, కృాఎష్ణ, నగేష్, సుమన్,అన్నదాతలు నర్సింగ్ రావు, పోచయ్య, సీనియర్ నాయకులు, ప్రకాష్,మన్నే రమేష్, రంగస్వామి,చిన్న, గోవర్ధన్ ,గోపనపల్లి గ్రామం వాసులు, స్థానిక భక్తులు, మహిళలు, పిల్లలు , కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీలంక నేవీ ఫ్లోటింగ్ డాక్ నిర్మాణంలో భారతదేశం సహాయం



హైదరాబాద్, మేజర్న్యూస్:: శ్రీలంక నావికాదళం కోసం భారతదేశం సహాయంతో నిర్మిస్తున్న 4000 టన్నుల కెపాసిటీ గల ఫ్లోటింగ్ డాక్కు అధికారికంగా బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. డెంపో షిప్ బిల్డింగ్ అండ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్లో ఈ వేడుక జరిగింది.గోవా, శ్రీలంకలోని భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లేతో పాటు శ్రీలంక నేవీ సీనియర్ అధికారులు, ఫ్లోటింగ్ డాక్ జాయింట్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా వర్చువల్ మాధ్యమం ద్వారా కార్యక్రమంలో చేరారు. కొలంబోలోని భారత హైకమిషన్ ట్వీట్ చేస్తూ శ్రీలంక నేవీ కోసం గోవా షిప్యార్డ్ నిర్మించిన 4000 టన్నుల ఫ్లోటింగ్ డాక్ యొక్క కీల్ లేయింగ్ వేడుక నిన్న డెంపో షిప్యార్డ్ గోవాలో జరిగింది. శ్రీలంక నావికాదళానికి చెందిన హైకమిషనర్, ప్రియంత పెరెరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకమిషనర్ బాగ్లే మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ భారతదేశం, శ్రీలంక మధ్య సహకారం, సామరస్యం, స్నేహం యొక్క శాశ్వతమైన బంధానికి ప్రతీక అని హైకమ్యూనిస్ట్ చెప్పారు. 'సాగర్' సిద్ధాంతం, 'నైబర్హుడ్ ఫస్ట్' విధానం యొక్క భారతదేశ విజన్ను సాకారం చేసే దిశగా శ్రీలంక డిఫెన్స్ ఫోర్సెస్ యొక్క సామర్థ్య నిర్మాణానికి, నిరంతర అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నామని అన్నారు.

## ప్రగతి భవన్ను ప్రజా భవన్గా మార్చినందుకు సి.ఎం. రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు-త్రిమూర్తి పిళ్లయ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బేగంపేట్లోని ప్రగతి భవన్ను నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి ప్రజా భవన్గా మార్చి,ఈ భవన్లో ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించుకునే ప్రత్యేక అవకాశాన్ని కల్పించిన ఘనత కేవలం సి.ఎం. రేవంత్రెడ్డికే దక్కిందని,సి.ఎం. రేవంత్రెడ్డి తాము పాలకులంకాదని, ప్రజల సేవకులమని చెప్పి,రాష్ట్ర ప్రజల ఆదరణను చూరగొన్న గొప్ప ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డిఅని ప్రముఖ సంఘ సేవకుడు,జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లైయ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుక ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రిమూర్తి పిళ్లైయ్ మాట్లాడుతూ గతంలో సమైక్యాంధ్రప్రదేశ్ పాలనలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్రెడ్డి హాయంలో ప్రగతి భవన్లోనికి నేరుగా సి.ఎం.నుకల్సి సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడాది తర్వాత ప్రగతి భవన్ను మాజీ సి.ఎం. కె.సి.ఆర్. తన సొంత కంచుకోటగా మార్చుకుని,ప్రజలకు ఏలాంటి ప్రవేశంలేకుండ పోలీసుల దిగ్భంధంలో ఉంచుకుని నియంత పాలనను కొనసాగించడంవల్లనే, ఈసారి జరిగిన ఏన్నికల్లో రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్. పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి,పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు. నూతన సి.ఎం. రేవంత్రెడ్డి రాష్ట్ర సచివాలయంలోకూడ విలేకరులకు బయట కాకుండ లోపలికి ప్రత్యేకంగా మీడియా పాయింట్ను ఏర్పాటు చేసి విలేకరులకు ఎంతో స్వేచ్ఛను కల్పించిందని, ఇదంతా సి.ఎం. రేవంత్రెడ్డి తీసుకుంటున్న సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుని,రాష్ట్ర ప్రజల్లో చెరగనిముద్రను సంపాదించుకుంటున్నారని,బి.ఆర్.ఎస్. పాలనలో అవినీతి,లంచగొండితనంపై సి.ఎం. రేవంత్రెడ్డి కొరఢా ఝుళిపించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

# విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంనుంచి మూడోసారి ఏమ్మెల్యేగా పోటీ చేసిన స్థానిక ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ ప్రత్యేకంగా తనకు ఓటువేసి భారీ మెజారిటీతో మూడోసారికూడ ఏమ్మెల్యేగా తనను గెలిపించిన స్థానిక ప్రజలకు తగిన అభినందనలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఓపెన్ టాప్ జీప్లో నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పర్యటించి,ఓటర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,మజ్లీస్పార్టీ నేతలు,స్థానిక బస్తీ పెద్దలు,కాలనీవాసులు తదితరులు,స్థానిక కార్పొరేటర్లు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్కు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# శ్రీరాంనగర్లో ఫిట్నెస్ జిమ్ ప్రారంభం



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. శరీర దారుఢ్యంతో పాటు ఆరోగ్యం, మానసిన ఉల్లాసానికి వ్యాయాయం ఎంతో దోహత పడుతుందని జిమ్ నిర్వాహకులు మహ్మద్ మోహినుద్దీన్, రఫి తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్లో మోహినుద్దీన్, రఫి శుక్రవారం ' రా ఫిట్ నెస్ ' పేరుతో నూతనంగా జిమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు, పురుషులకు ఫిట్నెస్ ట్రైనింగ్ అలాగే ఆరోగ్య బద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మహిళలకు ప్రత్యేక సమయం కేటాయించడంతో పాటు మహిళా ట్రైనరును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాకు వ్యాపారం ముఖ్యం కాదు అందరూ ఫిట్నెస్తో ఉండాలన్న తలంపుతో అతితక్కువ ఫీజ్ సౌకర్యం కల్పిస్తు ఈ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఎమ్మెల్యే మల్రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీం పట్నం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తారమతిపేట గ్రామంలోని కాంగ్రెస్ మహిళా నాయకురాలు మబ్బు మైసమ్మ ఆధ్వర్యంలో సురేఖ, విజయతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసి బొకే అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇద్దరు ప్రాపర్టీ నిందితులను అరెస్టు చేసిన సిసిఎస్ స్పెషల్ జోనల్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కళ్ళల్లో కారంచల్లి వారివద్దనుంచి డబ్బులను లాక్కొని తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను డి.డి. సి.సి.ఎస్. స్పెషల్ జోనల్ టీమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సిటీ డి.డి. సి.సి.ఎస్. డిప్యూటీ కమీషనర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఫలక్నుమాలోని బిబికా ఛస్మాలోని వట్టెపల్లికి చెందిన మహ్మద్ అబ్దుల్ మజ్హార్ (23),హుస్సేనీఆలంలోని జలాల్ కంచాకు చెందిన రఫైయ్ (16)లుకల్సి దుర అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బులను సంపాదించేందుకు ఇద్దరుకల్సి ఓ పథకాన్ని రచించారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో వీరిద్దరుకల్సి ద్విచక్రవాహనంమీద వెళ్ళుతూ, వాహనానికి ఏదురుగా వస్తున్న వారి కళ్ళల్లో కారం వేసి,వారివద్దనుంచి డబ్బులు లాక్కొని తప్పించుకుని తిరుగుతున్నారు.వీరు గతంలో పలువురుకల్సి పలు దొంగతనాలకు పాల్పడిన కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారంమేరకు తమ పోలీసులు నిఘావేసి,ఇద్దరు నిందితులను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడి కేసు ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో జోనల్ క్రైమ్ టీమ్ ఇన్స్పెక్టర్ డి. బిక్షపతి,హెచ్.సి.శ్రీశైలం, పి.సి. షాబాజ్,విక్రమ్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ -సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : బొంగుళూరులోని కళ్ళెం జంగారెడ్డి గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్ణయం మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్‌లు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడికి అస్వస్తత- పరామర్శించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శీతాకాల వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషిచేసి అస్వస్తతకు గురయ్యారు. ఈమేరకు 5రోజులపాటు హైద్రాబాద్ పయనీర్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వై.వి. గౌడ్‌ను శుక్రవారం మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించినట్లు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని అండగా తామున్నామని వై.వి గౌడ్ సతీమణి సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం స్వరూప గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు యాచారం రాజేశ్ గౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చినట్లు ఆయన వివరించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి వెంట కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని సత్యం గౌడ్ తెలిపారు.

## ఎమ్మెల్యే రంగారెడ్డికి ఘనంగా శాలువతో సన్మానం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్**

యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08) ఇబ్ర హీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఇబ్ర హీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసు పల్లి వీరేష్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శాల్వాతో సన్మానించారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతమైన మాట్లాడుతూ ఇంద్రమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు మహిళలకు సమన్యాయం జరిగేటట్లు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదువు వెంకటేష్. నరాల వెంకటేష్. కొంగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భరత్ నియామకం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 8 : ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన భరత్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఢిల్లీ లో ఈనెల 7వ తేదీ నుండి 10 వరకు జరుగుతున్న ఏబీవీపీ 69 జాతీయ మహాసభ లో భాగంగా 42వ తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని తనపై నమ్మకంతో 2వ సారి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమించడం జరిగిందని భరత్ తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నా వంతు మరింత బాధ్యతతో పోరాడుతానని ఏబీపీ రాష్ట్ర శాఖకు.. సహకరించిన విభాగ్ ఏబీవీపీ నాయకులకు భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

# బైకులను దొంగ రిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః మద్యానికి బానిసై బైకులను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన గూడూరు రాజు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై డ్రైవింగ్‌లో వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, త్రాగడానికి సరిపోకపోవడంతో ఎలాగైన డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.అప్పటి నుండి చేవెళ్ల చుట్టూ ప్రక్కల గ్రామాల్లో రోడ్లపై పార్క్ చేసిన బైకుల ప్లగ్ వైర్ కట్ చేసి బైక్‌ను స్టార్ట్ చేసి అక్కడి నుండి తీసుకెళ్లి తన తండ్రి పని చేసే దేవునిఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో తన స్వగ్రామమైన చేగూర్ గ్రామంలో ఎవరికి అనుమానం రాకుండా దాచిపెట్టాడు. ఎవరికి అనుమానం రాకుండా అమ్ముకోవాలని శుక్రవారం ఉదయం దొంగిలించి బైకులలో ఒక బైక్‌పై వెళ్తుండగా రాజేంద్రనగర్ పోలీస్‌సహకారం చేవెళ్ల పోలీసులు రాజు అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా అతని వద్ద మొత్తంగా 9 వేరు వేరు బైకులను స్వాదీన పర్చుకుని రిమాండ్‌కు తరలించారు. చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో రాజుపై కేసులు నమోదు అయ్యాయి. వాహనదారులు తమ వాహనాలను సురక్షిత ప్రాంతంలో పార్క్ చేసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- శాల్వాతో ఘనంగా సన్మానం
- ఆనందోత్సవంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08)ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు కలిసి తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్. ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. ఆనంద ఉత్సవంలో స్వీట్లు పంపిణీ చేశారు. రంగన్న గెలువు పేద ప్రజల కోసం నిలువెట్టు అద్దమన్నారు. ప్రతి ఒక్కరికి గూడు నీడ ఉద్యోగాలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్. ముత్యాల వెంకటరెడ్డి. ఇటికల లక్ష్మారెడ్డి. మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్. రాజిరెడ్డి. మంతన్ గౌరెల్లి యువ నాయకులు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ స్పీకర్ గా నియమితులైన వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో నియంతృత్వ ధోరణి కాకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండబోతుందని అన్నారు. నియంత లకు నియంతృత్వాని కి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణుల హర్షం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 08): తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దిలీప్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, గణేష్, అంజయ్య, చంద్రారెడ్డి,యాదయ్య పాల్గొన్నారు.

## 15న మాడ్గుల మండల జనరల్‌బాడీ సమావేశం

**– మాడ్గుల ఎంపిడిఓ రాఘవులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 15న నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాఘవులు తెలిపారు. ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన ఉదయం 10–30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వశాఖల ప్రగతి నివేదికలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి జిల్లాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యులు, మండల కో–ఆప్షన్ సభ్యులతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మన్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్‌లు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు. అదే విధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో నిర్ణీత సమయానికి సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపిడిఓ రాఘవులు పేర్కొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపిన టిఎన్‌జిఓ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్‌రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వేంకటేశ్వర్లు,సత్యనారాయణగౌడ్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ఎం.హుస్సేనీ (ముజీబ్),కేంద్ర సంఘం నాయకులు టి. పర్వతాలులుకల్సి నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియ జేశారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్,జూపల్లి కృష్ణారావులనుకూడకల్సి అభినందనలు తెలియజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ 10లక్షల ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల ,కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల తరపున ప్రత్యేకంగా నూతన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని యావత్ తెలంగాణ ఎన్జీవోల సంఘం పక్షాన హర్షాతిరేకాలు వ్యక్తంచేసి,అభినందనలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. అంతకుముందు నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఎంతో ఆనందోత్సవంతో ప్రత్యేకంగా టపాసులు కాల్చి,భారీ కేక్ కటింగ్ కట్‌చేసి,అందరిని తినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,కస్తూరి వేంకటేశ్వర్, కొండల్‌రెడ్డి, ఉమాదేవి రెడ్డి,జిల్లా ప్రతినిధులు విక్రమ్‌కుమార్, కె.ఆర్. రాజ్‌కుమార్,జె. బాల్‌రాజ్,సభ్యులు కె.శ్రీనివాస్, ఖాలీద్,వైదిక్,బి. శంకర్,శ్రీధర్,ముఖీం ఖురేషి,వహీద్,ఇతర యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తలసానికి పలువురి శుభాకాంక్షలు

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సనత్ నగర్ ఎమ్మెల్యేగా మూడోసారి భారీ మెజార్టీతో గెలుపొందిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శుక్రవారం కూడా నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం, నగర్ లోని గణేష్ టెంపుల్, ఉజ్జయిని మహంకాళి ఆలయ అర్చకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆయా ఆలయాలకు చెందిన కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. జైన్ సమాజ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, మహంకాళి ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, బల్కంపేట ఆలయ ట్రస్టీ సాయిబాబా గౌడ్, కమిటీ సభ్యులు బచ్చు మహేష్, మహేందర్, దుబాయ్ శ్రీను, జగదీష్ ప్రసాద్, బల్కంపేట ఆలయ కమిటీ సభ్యులు పుష్పలత, గౌతమ్, కూతురు నర్సింహ, రోజా రెడ్డి, నాయకులు రాజేష్, మైనార్టీ కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ అనిల్ కుమార్, కుర్మాచలం, జైన్ సేవా సంఘ అధ్యక్షులు యోగేష్ జైన్, అశోక్ జైన్,



సురేష్ సురానా, సుభాష్ తదితరులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త ప్రభుత్వానికి విశ్వకర్మ ప్రతినిధుల శుభాకాంక్షలు

- కొత్త ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అందజేయాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌గా నామకరణం చేయడం హర్షణీయమని అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్‌రెడ్డికి విశ్వకర్మ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన విశ్వకర్మలను గత ప్రభుత్వం విస్మరించిందని, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడ్డ విశ్వకర్మల అభివృద్ధికి, సంక్షేమానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2వేల కోట్ల రూపాయల నిధులతో విశ్వకర్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మ బిడ్డకు 7 వేల రూపాయల పించన్, ఇళ్లు లేని వారికి ఇండ్లు అందించే విధంగా చూడాలని ఈ సందర్భంగా విశ్వకర్మ ప్రతినిధులు కొత్త ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవాంచ మురళి, అద్దంకి కృష్ణమాచారి, అధికారిప్రతినిది పడాల సతీష్‌చారి, లీగల్ అడ్వైజర్ పగిడోజు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, పట్నాల సావిత్రి, ఆర్ వి లక్ష్మి, ఇంద్రాల అశ్విని, అరుణ, రామ్మూర్తిలు పాల్గొన్నారు.

# బాంక్వెట్ హాల్ ప్రారంభించిన కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వీకేఆర్ బాక్విట్ హాల్ను స్థానిక కార్పొరే టర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికంగా అందరికీ అందు బాటులో ఈ హాల్ను ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి అభినం దనలు తెలిపారు.

# బాలోత్సవం

ముషీరాబాద్ మేజర్ న్యూస్:తెలంగాణ బాలోత్సవం పిల్లల పట్ల బాధ్యతను తన భుజాలపై వేసుకుంది బాల బాలికల్లో సృాఎజనాత్మకత ను వెలికితీస్తుందని తెలంగాణ బాలోత్సవ ముగింపు సభలో వ్యక్తులు తెలిపారు. తెలంగాణ బాలోత్సవం ముగింపు సంబరాలు బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇస్రో చంద్రయాన్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ బాలోత్సవ కార్యక్రమంలో 102 పాఠశాలల లోంచి 6000 మంది విద్యార్థులు హాజరయ్యారు, 200 మంది ఉపాధ్యాయులు, 70 మంది న్యాయ నిర్ణయితలతో , 108 మంది వాలెంటైర్స్ లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా బాలోత్సవ ముగింపు సంబరాలు జరిగాయి. ఈ బాలోత్సవాలలో బతుకమ్మ, దాండియా, సైన్స్ ప్రదర్శన ,కోలాటం, తో పాటు చిన్నారులు వ్యర్థాలకు అర్థాలను వెతికారు. సైన్స్ ప్రదర్శనతో అబ్బురపరిచారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా దక్కన్ పత్రికా ఎడిటర్ ఆక్స్ఫర్డ్ పాఠశాల అధినేత వేద కుమార్, భారత్ విద్యాసంస్థల అధినేత వేణుగోపాల్, తెలంగాణ బాలోత్సవ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సరదాగా సందడిగా తెలంగాణ బాలోత్సవ సంబరాలు పిల్లల పండగ జరిగిందన్నారు. బాలోత్సవ పిల్లల ప్రపంచం భలే ఉత్తేజం ఉత్సాహం నింపిందని తెలిపారు. ఎక్కడ పిల్లల కోసం ఆలోచిస్తారో అక్కడే మానవత్వం వెల్లువెరుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు పిల్లల కోసం కాస్త సమయాన్ని కేటాయించాలన అలా కేటాయిస్తే ప్రపంచం ఎంత ఆనందంగా ఉంటుందో తెలుస్తుంది అని తెలిపారు. పిల్లలు స్వయం ప్రకాశకులు నేలకు అందాలను మోసుకొస్తారు గాలికి సుగంధాన్ని అదుతారు కలలు గన్న ప్రపంచాన్ని రంగురంగుల బొమ్మలుగా మలుస్తారు చూసిన జీవితాన్ని కథలుగా అల్లుతారు పిల్లలు చెయ్యలేనిది అంటూ ఏదీ ఉండదు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి ఆకాశాన్ని తాకుతారు అని తెలిపారు. పిల్లల గురించి ఆలోచించడం అంటేనే దేశ భవిష్యత్తు గురించి ఆలోచించడం మార్పు పిల్లలనుంచే రావాలి మార్పుకు పిల్లలే పునాదులు కావాలన్నారు. చిన్నారులకు కేవలం పుస్తకాలు మాత్రమే కాదని ఆటపాటల్లో నైపుణ్యం పెంపొందించాలని కోరారు. విద్యార్థులను ఆక్వేరియంలో చేపల మాదిరి కాకుండా సముద్రంలో చేపల వలె పెంచాలన్నారు. శాస్త్రీయ ఆలోచనలు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి అటువంటి ఆలోచనల నుంచి వచ్చింది తెలంగాణ బాలోత్సవం అన్నారు. బాలల పట్ల బాధ్యతను తెలంగాణ బాలోత్సవం తన భుజాన పై వేసుకొని చిట్టి బుర్రల్లో దాగున్న సృా ఎజనాత్మక ను వెలికి తీసే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మట్టి ముద్దలను సైతం ముద్దు ముద్దు బొమ్మలుగా చిన్నారులు మలుస్తున్నారని వారికి నచ్చిన అంశంపై ప్రోత్సహించే విధంగా పనిచేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఆడపిల్లలు లేడీ పిల్లల వలే కాకుండా పులి పిల్లల వలె విజృా ఎంభించాలని కోరారు. ఈ సంబరాలలో తెలంగాణ బాలోత్సవ కార్యదర్శి సోమయ్య, కోశాధికారి బుచ్చిరెడ్డి, సుజావతి, కోయ వెంకటేశ్వర్లు, మమత, రూప, లక్ష్మి, విజ్ఞాన దర్శిని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టీ కొట్టు హన్మంతన్నను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ ఆఫీసు దగ్గర 25 ఏళ్ల క్రితం ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిత్యం టీ తాగిన విషయాన్ని గుర్తు పెట్టుకుని హన్మంత్ అన్న దగ్గర టీ తాగిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం ఆయనతో కొద్దిసేపు ముచ్చ టించి, యోగ క్షేమాలు తెలుసుకొని, నాటి నుండి నేటి వరకు టీ కొట్టు నడుపు కుంటున్న హన్మంతన్నను అభి నందించి, హన్మంతన్నకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానిం చారు. ఈసందర్భంగా ఇన్నాళ్లయినా తనను మరిచిపోకుండా అందులోనూ మంత్రి స్థానంలో ఉండి కూడా ఈ హన్మం తన్నను గుర్తించి మరలా టీ తాగడానికి వచ్చినందుకు ఆనందంతో మనసు ఎంతో ఉప్పొంగిపోతుందని హన్మంతన్న తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

